
# అప్రియ సత్యం

భమిడి వెంకటేశ్వర్లు

ఓ రోజు రాత్రి ఎనిమిది గంటలకు ఆనందరావు ఇంటికి వెళ్లాను. శుక్రవారం కాబట్టి, చిత్రలహరికి ముందు వ్యాపార ప్రకటనలు ప్రసారమవుతున్నాయి టీవీలో. కాలింగు బెల్లు శబ్దానికి ఆనందరావు భార్య తలుపు తీస్తూ అడిగింది "ఎవరు కావాలి" అంటూ.



నా గురించి పరిచయం చేసుకున్నాను.

లోపల్నుంచి పిలుపురాగానే లోపలకు వెళ్ళిందామె. లోపల ఓ మగగొంతు ఏదో అంటూ ఉండటం నాకు వినిపిస్తోంది అస్పష్టంగా.

"ఆయనకు కొద్దిగా అనారోగ్యంగా ఉంది. ఇప్పుడే నిద్రలేచారు. మీరు ఆదివారం వస్తే బాగుంటుంది" అంది ఆనందరావు భార్య.

ఆదివారం తొమ్మిది గంటలకు మళ్ళీ వెళ్లాను. గుమ్మంలోనే ఎదురైంది ఆనందరావు భార్య "ఇప్పుడొచ్చారా... ఆయన ఇప్పుడు 'మహాభారత్' చూస్తారు. తరువాత భోజనం చేసి ఆల్వాల్ వెడతారు. సాయంత్రం వస్తే బాగుంటుంది" అంటూ నన్ను కనీసం లోపలక్కూడా ఆహ్వానించలేదు. నాకు కోపం వచ్చింది. అవసరం నాది. అవకాశం వారిది. కాబట్టి తమాయించుకోవలసి వచ్చింది.

సాయంత్రం తిరిగి వాళ్ళింటికి వెళ్లలేకపోయాను. ఆఫీసులో పని ఒత్తిడి వల్ల. మర్నాడు సాయంత్రం ఆరింటికి వెళ్లాను. "నిన్న మీ కోసం ఆయన చాలా సేపు ఎదురు చూశారు. ఎవరింటికో వెళ్లాలనుకున్నారు కూడా.... అంటూ చెప్పింది ఆ యిల్లాలు.

"అందుకే యిప్పుడొచ్చాను"... అన్నాను.

"ఆయన ఇంకా ఆఫీసు నుంచి రాలేదు. వచ్చేందుకు లేటవుతుందేమో..." అంది తను.

ఆవిడ మాటలు నాకు అబద్ధంగా తోచాయి. స్కూటరుకున్న బాగులో నుంచి ఫైళ్ళు కనిపిస్తున్నాయి నాకు. "బుధవారం ఎనిమిది గంటలకు వస్తాను.... ఫరవాలేదు కదా. లేక "చిత్రహార్" చూస్తారేమో" అన్నాను కావాలనే.

"ఫరవాలేదు రండి"

కాని ఆ రోజు ఏడు గంటలకే వెళ్లాను.

"ఇప్పుడే వచ్చారు... కూర్చోండి" అంటూ కుర్చీ చూపింది ఆ యిల్లాలు - తను లోపలకు వెడుతూ.

పది నిముషాలకు వచ్చాడు ఆనందరావు. మరోసారి పరిచయం చేసుకున్నాను. "మంచి నీళ్ళు కావాలా" అని అడగలేదు ఆయన. "ఇప్పటికే చాలాసార్లు వచ్చారట మీరు" అని అంటాడేమో అనుకున్నాను.

"ఏవిటి విషయం" అని క్లుప్తంగా అడిగాడు.

"ఆ మధ్య మీ మేనమామగారు - చలపతిరావుగారు వచ్చి చెప్పారు. మీరు మీ అబ్బాయికి వివాహం చేయాలనుకుంటున్నట్టుగా" అంటూ విషయం ప్రస్తావించాను. తరువాత మా అన్నయ్య గురించి, పిల్లల చదువులు, ఆస్తిపాస్తులు మొదలైన వివరాలు చెప్పాను. అన్నయ్య పెద్ద కూతురి వివాహం విషయం ఆనందరావు కొడుక్కి చెప్పే ప్రయత్నం. చలపతిరావుతో ఓసారి చెప్పాను. ఆయన మా అన్నయ్య కూతుర్ని రెండు మూడు సార్లు మా ఇంట్లో చూశాడు. అప్పుడు ఆనందరావు గురించి తెలిసింది.

"మే మింకా మావాడి వివాహం గురించి ఏదీ ఆలోచించలేదు.... అనుకోలేదు అన్నాడు ఆనందరావు చటుక్కున.

వీళ్ళు ఈ విషయం ఇంట్లో అనుకోకపోతే చలపతిరావు కెలా తెలిసింది. ఎందుకు చెప్పినట్టు నాతో.... నాకిది కొంచెం బాధ కలిగించింది.

"మా ఊళ్లో అయిదు ఎకరాల పొలం ఉంది. రెండెకరాల కొబ్బరి తోట ఉంది. లంకంత పెంకుటిల్లుంది. ఏడాదికి ముప్పయ్ వేల ఆదాయం వస్తుంది వాటి మీద. మా పెద్దాడికి డిగ్రీ చదువు చెప్పిద్దామనుకున్నాను. కాని వాడు ఇంజనీరింగ్ చదువుతానన్నాడు. బ్రిలియంటు కాబట్టి గవర్నమెంటు కాలేజిలో, ఈ



ఉద్యోగి [బాస్‌తో]: రెండు రోజులు లీవు కావాలి సార్!

బాస్: మొన్ననే గదయ్యా రెండు రోజులు తిరుపతికని వెళ్ళావు!

ఉద్యోగి: క్షేమంగా ఇంటికి చేరితే మళ్ళీ వస్తానని మొక్కుకున్నాను సార్.

కె. బాల్‌రాజ్, షాద్‌నగర్

సిటీలో సీటు దొరికింది - అందులోనూ కంప్యూటర్ ఇంజనీరింగ్‌లో. వాడు ఇంటెలిజెంటు కాబట్టి డిస్టింక్షన్‌లో పాసయ్యాడు. పైగా బోలెడు విదేశీ కంపెనీల నుంచి ఆఫర్సు వచ్చాయి- ఆరేడు వేలు జీతం ప్రపోజు చేస్తూ. ఏమిటో.... ఆఫీసుకు వెళ్లాలంటే భయంగా ఉంటోంది.... " అంటూ ఓ క్షణం ఆగాడు ఆనందరావు.

"ఎందుకు" అని అడిగాను.

"భలేవారండీ మీరు..... మీ వాడికి వివాహం ఎప్పుడు చేస్తారు.. రెండు లక్షలిస్తాం... అమెరికా చదువు చెప్పిస్తాం...పోష్ లొకాలిటీలో ఫ్లాట్ కొనిస్తాం. మారుతీ కారు ఇస్తాం అంటూ చంపేస్తున్నారు. ఆస్తి పాస్తులు, కట్నకానుకలు ఎందుకు.. సంసారపక్షంగా, సామాన్యంగా ఉండే మధ్యతరగతి అమ్మాయి కోసం మా ఆశ.... అన్వేషణ... మనమంతా ఒకటి.... కావలసిన వాళ్లం... పైగా ఒకే ప్రాంతం వాళ్లం..... అయినా అప్పుడే మీ అన్నయ్యగారికేం తొందర... చదువు చెప్పించమనండి...' అన్నాడు ఆనందరావు నవ్వుతూ.

ఆయనవైపు పరీక్షగా చూశాను. నుదుట కుంకుమ బొట్టు..... మెడలో రుద్రాక్షలు.

"మీరు వివాహం గురించి ఆలోచించినప్పుడు మాకు తెలపండి... ఇదిగో అమ్మాయి ఫోటో..... వివరాలు ఈ కాగితంలో ఉన్నాయి. ఉత్తరం రాసి ఈ కవరులో పెట్టి పోస్టు చేయండి. లేదంటే చలపతిరావుగారి ద్వారా కబురు చేయండి...." అంటూ లేచాను.



"ఏవండీ జంబునాథంగారు! మీ నటజీవితంలో ఎన్నో బిరుదులు సంపాదించారు కదా! ఇప్పుడు మీరు ఎలా ఫీలవుతున్నారు?" అడిగాడు పత్రికా విలేఖరి రిటైరై కొంచెం పేదస్థితిలో ఉన్న నటుణ్ణి ఇంటర్వ్యూ చేస్తూ.

"ఆ బిరుదులు గురించి తగలేసిన డబ్బును గాని జాగ్రత్త చేసుకుని ఉంటే ఇప్పుడు నా పరిస్థితి ఇలా ఉండేది కాదని ఫీలవుతున్నాను" అన్నాడు నిరాశగా ఆ నటుడు.

- చీకటి మృత్యుంజయరావు

దాదాపు అయిదు నెలలు గడిచిపోయాయి. ఓ రోజు చలపతిరావు మా ఇంటికొచ్చాడు. "ఏమిటండీ, ఇదెక్కడైనా ఉందా.... మా ఆనందరావు అలా అన్నాడనుకోండి.... మీరు ఉత్తరం కోసం ఎదురు చూడటం ఏమిటి.... అవసరం మీది కాబట్టి నాలుగైదుసార్లు వెళ్లాలి కదా" అంటూ.

"ఇంతకీ విషయం ఏమిటి" అని అడిగాను. "ఈ సంబంధం నేను కుదురుస్తాను. ఏ మాత్రం కట్నం ఇస్తారు మీ అన్నయ్యగారు" అడిగాడు చలపతిరావు.

"అన్నయ్యకు అంత తాహతులేదు..." అన్నాను.

"వరుడు ఇంజనీరు... పైగా స్థితిపరుడు. ఫారిను చాన్సు కూడా ఉంది. ఒక లకారం ఇప్పిస్తే ముందుకెళ్ళచ్చు... అదేనా నెలలోపల అయితే" అన్నాడాయన.

"మీరు వెళ్ళి మా ఫోటో, వివరాలు పంపమని చెప్పండి" మేము వేరే ప్రయత్నం చేసుకుంటాం" అన్నాను.

"ఎందుకు" అని ప్రశ్నించాడు తను.

"మీ ఆనందరావుగారికి సొంత వ్యవసాయం లేదు. కౌలుకు చేస్తున్నది సొంతం ఎలా అవుతుంది... పైగా యింటికి ఎన్నోసార్లు వెళ్ళినా, సార్ కూడా చెప్పలేదు. మేము కబుర్లు చెప్పకపోయినా, గౌరవ మర్యాదలకు విలువనిస్తాం. మీరు చెప్పబట్టి వాళ్ళింటికెళ్ళాను. అంతేగాని మరేంలేదు" అన్నాను.

"మీరు అలా అనటం బాగాలేదు" అన్నాడు చలపతిరావు చటుక్కున.

"ఏది బాగోలేదంటారు. ఇంట్లో వుండి లేరని చెప్పించడం సభ్యతనుకోవాలా... అటువంటి డిక్షనరీ మా దగ్గరలేదు. మమ్మల్ని క్షమించండి" అన్నాను నేను.

సరిగ్గా యిరవై రోజులకు ఆనందరావు వచ్చాడు ఓ ఆదివారం. అప్పుడు నేను 'మహాభారత్' చూస్తున్నాను. ఆయన తిన్నగా లోపలకొచ్చేసాడు" టీవీ చూస్తున్నారా... అందులో మహాభారత్... జోరుగా లేదూ" అంటూ.

నేను ఆశ్చర్యంగా ఆనందరావువైపు చూసాను. "ఇంతకీ మామీద దయకలిగిందేమిటి తమరికి" అన్నాను వెటకారంగా.

తిన్నగా పాయింటులో కొచ్చేసాడాయన "మా చెల్లెలుకు ఆరుగురు కొడుకులు, ముగ్గురు కూతుళ్ళు చిత్రం ఏమిటంటే అమ్మాయిలు ముందుపుట్టారు... బావగారికి మూడెకరాల పొలం ఉంది. ఆరు నెలల్నుంచి ఆయన ఆరోగ్యం బాగుండటం లేదు. పైగా అన్నదమ్ములు ఎవరూ సాయపడరు. మా చెల్లెలొచ్చి నన్ను అర్థించింది. సంబంధాలు చూడమని".

"మీ అబ్బాయికి చేసుకోవలసింది పుణ్యం, పురుషార్థం రెండూ ఉండేవి. పైగా మీ ఆస్తిపాస్తులు మీ మేనకోడలు-కోడలు హోదాలో అనుభవిస్తుంది. మీ చెల్లెలు కూడా సంతోషిస్తుంది" అన్నాను.

"వాళ్ళకి సామాన్యంగా ఉండే సంబంధం చాలుట" అని మాత్రం అన్నాడు.

పెళ్లి సంబంధాలున్న వివరాలు చూపే రిజిష్టరు యిచ్చాను చూసుకోమని. ఆయన ఆరేడు సంబంధాలు నోట్ చేసుకున్నాడు. "మీ అన్నయ్యగారి అమ్మాయి ఫోటో పంపించాను మామయ్య చేత" అన్నాడాయన లేస్తూ.

"మీరు పంపిస్తే ఎందుకందదు" అన్నాను నేను.

ఆనందరావు కొడుక్కి వివాహం నిశ్చయమైందని తెలిసింది- అమ్మాయి బాంకులో పని చేస్తోంది. లక్షన్నర కట్నం. పాతికవేలు లాంచనాలు అని. కాని నేను యీ విషయం ఆయనతో ప్రస్తావించలేదు.

నెల రోజుల తరువాత హడావిడిగా వచ్చాడు ఆనంద రావు- ఓ ఆదివారం ఎనిమిదిన్నరకు. అప్పుడు నేను హైకోర్టు కాలనీకి బయలుదేరుతున్నాను- ఓ పెళ్ళి సంబంధం గురించి చెప్పేందుకు.

"కూర్చోండి" అన్నాను కుర్చీ చూపిస్తూ.

ఆయన ముఖంలో అనీజీనెస్ కన్పిస్తోంది.

"మీరు ఎందరికి సంబంధాలు చెప్పారు" అడిగాడు.

"ఏమో... నేను లెక్కపెట్టను. గుర్తుంచుకోవలసిన అవసరంగా, విషయంగా భావించను"

"మీరు యిది ఎందుకు చేస్తున్నారు"

"సరదాగా... హాబీగా..."

"ఏ మాత్రం సంపాదించారు"

"అనవసర విషయాలు మాట్లాడటం. మంచిదికాదు. సభ్యత కాదేమో... ఇంతకీ మీకేం కావాలి" నాకు కోపం వచ్చింది.

"మీరు చేస్తున్నది సేవ కాదు... నాటకం... పెద్ద బూటకం... ఈ విషయం తెలియక, జనం పిచ్చివాళ్ళు కాబట్టి, మీ దగ్గరకొస్తున్నారు" ఆవేశంగా అన్నాడాయన.

"జనం పిచ్చివాళ్ళు కాదు. మనం చేసే పిచ్చి పనులు మనల్ని పిచ్చివాళ్ళుగా మారుస్తుంది. ఇది నా నమ్మకం... అభిప్రాయం..."

"మీ అన్నయ్యగారి సంబంధం కాదన్నానని యిలా చేయడం బాగోలేదు... ఏమిటి మీకు కలిగిన లాభం, ప్రయోజనం..."

"మీ సంబంధం కుదరకపోవడమే వారికి మంచిద యింది... అన్నయ్య కూతురు చేసుకున్న పుణ్యం. దాని అదృష్టం..." అన్నాను నేను.

"ఏ విషయంలో" నా మాటలకు అడ్డుపడుతూ అడిగాడు ఆనందరావు.

"ఏడాది లోపలే మీరు వారిని బికారులను చేసి వదేసేవారు... జలగలకైనా పశువుల రక్తం కొంత తాగేక సరిపెట్టుకుంటాయి" చెప్పాను నేను.

"మీరు ఎవరితో ఏం మాట్లాడుతున్నారో తెలుసా..." అన్నాడు వెంటనే. ఆయన ధోరణి నాకు నచ్చటం లేదు.

"నేను అదే ప్రశ్నను మీకు వేస్తే" అన్నాను.

ఆనందరావు ఏదో ఆలోచిస్తున్నాడు" మీ మాటలు నాకేం అర్థం కావటం లేదు" అన్నాడు.

"ఇందులో అర్థం కాకపోవటానికి ఏముంది. అచ్చ తెలుగులో, స్వచ్ఛంగానే ఉంది నా భాష. చూడండి సార్. మనల్ని భగవంతుడు మనుషులుగా పుట్టించి గొప్ప ఉపకారం చేసాడని నా ఉద్దేశం. కాని మనం సంస్కారం, వివేకం ఎక్కడో వదిలేసేమేమోననిపిస్తుంది. మంచిని మంచిగాను, చెడుని చెడుగానూ చూస్తేనే మంచి చెడు లు మన మధ్య ఉంటాయి. మీ అబ్బాయి విషయంలో మరికొంత సడలింపు చూపాల్సింది. దేనికైనా పట్టువిడు పులు అవసరం... ఏమంటారు..."

"ఇంతకీ నేనేం చేసాను" ఎదురు ప్రశ్నించాడు ఆనందరావు.

"మీకు తెలును .. నాకు తెలును. ఇక యితరులకు తెలియాల్సిన అవసరం ఉందంటారా. నన్ను ఆడి పోసుకోవటమే మీ ఉద్దేశంగా తోస్తోంది. ఎదుటివారిని నిందించే ముందు నిజానిజాలు గురించి ఆలో చించాలి. ఏమైనా మీరు చేసింది ఏ మాత్రం హర్షించేది కాదు. అది పద్ధతీ కాదు. నటుడు స్టేజీ మీద నటిస్తాడు. అదే నటుడు స్టేజీ దిగిపోయాక మనిషిగా, మామూ లుగా ప్రవర్తించాలి. గతం మరిచిపోవాలి. స్టేజీ మీద జీవితం వేరు. వాస్తవం వేరు. దేని పరిమితులు దానికు

*గోవిందరావు లైటు స్తంభం దగ్గర సీరియస్‌గా వెతుకుత న్నాడు.*

*"గోవిందరావూ! ఏమిటి! సీరియస్‌గా వెతుకు తున్నావు?" అడిగాడు దారినపోయే దానయ్య.*

*"చీకట్లో నా ఉంగరం పోయింది. వెతుకుతు న్నాను" చెప్పాడు గోవిందరావు*

*"చీకటిలో పోతే ఇక్కడ వెతుకుతున్నావే?" అడిగాడు దానయ్య.*

*బాగుంది చీకటిలో వెతుకుతే దొరుకుతుందా? అందుకనే వెలుతురులో వెతుకుతున్నాను!!" చెప్పాడు గోవిందయ్య.*

న్నాయి. అన్నింటికీ ఒకటే మంత్రం పనికిరాదు. నాలుక ను చక్కగా మాట్లాడించాలి. మాట్లాడనివ్వాలి ... నిజాని కి గోపాలరావుగారు దేవుడు ... అయన్ని మీరు మీ ధనదాహంతో లొంగదీసుకోవాలనుకున్నారు."

నా మాటలకు అడ్డుపడ్డాడు ఆనందరావు వెంటనే "ఈ విషయం ఎవరు చెప్పారు మీకు మా మామ య్యా"

"మీ మామయ్య ఎందుకు చెప్తాడు. ఆయన మీ మనిషి కదా ... మీ గురించి మాట్లాడతాడు" అన్నాను.

"అయితే ఎవరు చెప్పారు."

"గోపాలరావు గారే ... మీ సంబంధం వదులుకున్నాక తన కూతురికి మంచి సంబంధం చెప్పమని అడిగాడు. నాలుగు సంబంధాలు చెప్పాను. ఒకటి బాగా నచ్చింది. అదే నిశ్చయం చేసుకున్నాడు. త్వరలో తాంబూలాలు తీసుకుంటారు ... బైదిబై, అన్నయ్య కూతురికి కూడా పెళ్ళి నిశ్చయమైందిఇ. కాబోయే అల్లుడు బొంబాయిలో కెమికల్ ఇంజనీరు. పాతిక వేలు కట్నం. వారికీ బోలెడు ఆస్తి ఉంది ..." అంటూ చెప్పాను.

ఆనందరావు యింకేదో ఆలోచిస్తున్నట్లుగా ఆయన ముఖకవళికలు తెలుపుతున్నాయి.

"మీరు రుద్రాక్షలు, విభూతి, గంధం, కుంకుమ



భర్త: ఏమేవ్! అన్నం నబ్బు వాసన వస్తుంది ఏమయ్యిందండి..?

భార్య: ఏం లేదండి అన్నం మాడిందని నబ్బు పెట్టి కడిగేను... చెప్పిందా అతి తెలివి ఇల్లాలు.

ధరిస్తూ ఆధ్యాత్మిక గ్రంథ పఠనం చేస్తారు. ఇతరుల కోసం యిదంతా చేయనవసరం లేదేమో ... మన చేతలు మనసుని బట్టి, ఆలోచనలను బట్టి ఉంటాయి. మీకు నష్టం కలిగితే, కలిగిస్తే నాకేం లాభం! అటు వంటి పనులు, చేతలు నాకిష్టం వుండవు. నేను చేయ ను. అలా చేసే వారిని దూరంగా ఉంచుతాను. చేతనైతే ఉపకారం చేస్తాను. అంతేగాని అపకారం, అన్యాయం చేసే ఉద్దేశం - ఆలోచన ఉండదు నా విషయంలో. ఇప్పటికీ మీకేం మించిపోయింది లేదు ..." అంటూ ఆగాను ఆయన వైపు చూస్తూ.

"ఏ విషయంలో" అని ప్రశ్నించాడు తను.

"అదే ... గోపాలరావుగారితో వియ్యం విషయంలో ... వారి పెద్దమ్మాయికి సంబంధం కుదిరింది కాబట్టి రెండో అమ్మాయిని అడగండి. ఇందులో తప్పేంలేదు. ఆయ నకు ముగ్గురు కూతుళ్ళు. వారికి మూడిళ్ళు కట్టించి ఉంచాడాయన. వాటి విలువ దాదాపు పన్నెండు లక్ష లుంటుంది. ఇకపోతే గోపాలరావుగారికి మూడేళ్ళ సర్వీ సు మాత్రమే ఉంది ... రిటైరయ్యాక ఆఫీసు నుంచి మూడు నాలుగు లక్షల దాకా లభిస్తుంది. ఆయనకు మగ సంతానం లేదు కాబట్టి ఇదంతా ఈ పిల్లలకే చెందుతుంది. కాని మీరు కట్నాన్ని ఆస్తిపాస్తుల్ని విడివిడిగా చూసి రంగంలోకి దిగారు. అవి వాటా ను ముందే రాసిమ్మన్నారు. ఇది పొరపాటు కాదంటారా ... మీరే గోపాలరావుగారి స్థానంలో ఉంటే చేస్తారా ... అలాగే, బ్యాంకులో పని చేస్తున్న అమ్మాయి విషయంలో నూ చేసారు ... ముందే కట్నం సొమ్ము యిచ్చేయమంటే సబబుగా ఉంటుందా ... ఎనిమిది నెలల తరువాత కదా వివాహం జరిగేది ... ఈలోగా ఆ డబ్బు మీద వడ్డీ కూడా మీరు ఆశించారన్నమాట ..."

"మరోసారి కలుస్తాను ... మీరు ఎక్కడికో బయలుదే రుతున్నారు కదా ..." అంటూ వెళ్ళిపోయాడాయన.

నేటి మనుషుల్లో రక్తం ప్రవహించటం లేదేమో ... డబ్బు గురించిన ఆలోచనలే నరనరాల్లో జీర్ణించుకుపో తోంది. రోజుకున్న ఇరవై నాలుగు గంటల్లోనూ డబ్బు సంపాదనే ప్రముఖంగా చోటు చేసుకుంటోంది. దాని కోసమే ప్రయత్నాలు ... పరుగులు ... వెంపర్లాట ... ఆరాటమూ ... ఇక వివాహ రంగం మరీనూ ... అమ్మాయి అందం, చదువు, ఉద్యోగం, ఆస్తిపాస్తులతో పాటు కట్నకానుకలూ కావాలి, రావాలి, యివ్వాలి ... అప్పుడే వరుడి చేతిలోని తాళి వధువు మెడను అలంకరిస్తుంది. ఈ తతంగానికి ఫ్లాష్‌బాక్‌లో బోలెడంత చర్చ, సంభా షణ ... తిరుగుళ్ళు, ఆందోళన, టెన్షను, వగైరా ... అన్ని పాయింట్లకూ కరెక్టుగా జవాబులు దొరికే వరకూ వరు ళ్ళు వయసుని పెంచేసుకుంటున్నారు. వారి కంటే మరింత దర్జాగా, ఠీవీగా, హుందాగా, హాయిగా కన్నవా ళ్ళు ...

వివాహం అనే వంతెనకు రెండు స్తంభాలు. ఆ రెంటినీ ఆశ-దురాశలతో డబ్బు నిలబెడుతోంది. కొంద రు మనిషిగా, మనసున్న మనిషిగా, మానవత్వ దృష్టితో ఆలోచిస్తున్నారు. ఇలాంటి వారు అరుదుగా కనిపిస్తు న్నారు. అటువంటి వారిలో ఆనందరావు కొడుకు ఒకడు ... అతను తండ్రితో పోట్లాడి, ఎదిరించి తనకిష్టమైన అమ్మాయిని వివాహం చేసుకున్నాడు. అందుకే ఆ తండ్రీకొడుకులు విరోధులయ్యారు. శత్రువులయ్యారు ●